ఈవారం కథ

# భలే ఛాన్స్

ఎమ్.జె.వి. భువనేశ్వరరావు

## “ఏవండోయ్.. మీరే... త్వరగా వెళ్ళండి...”

క్రొత్తగా నా జీవితంలోకి అడుగు పెట్టిన సాక్షాత్తు నా శ్రీమతి అలా చెప్పేసరికి ఒక్కసారిగా ఈ లోకంలోకి వచ్చాను.

“క్రిందాంటీ మరలా బయటికి వెళ్తారంట. యిప్పుడే పంపమన్నారు మిమ్మల్ని” మళ్ళా అదే మాట.

“ఇంతకీ ఏంటి కథ?” సందేహం వెలిబుచ్చాను.

“పట్టుమని పదిహేను రోజులు కూడా లేదు. ఆషాడంకి నే వెళ్ళిపోతే మీ భోజనం సంగతేంటి?’

“మరలా షరా మామూలేగా. హోటల్స్ ఉండనే ఉన్నాయ్ ” జవాబిచ్చాను.

“అయ్యబాబోయ్ . అంత పని చేస్తారా? పెళ్ళయ్యేక కూడా మీరు హోటల్ భోజనం చేస్తే మీ ఆరోగ్యం ఏం కాను?” భయం వెలిబుచ్చింది.

“అయితే నేనిప్పుడేం చెయ్యాలంట?”

“మీరిప్పుడు క్రిందాంటీ గారి వద్దకు వెళ్ళాలి. ఆవిడ వంట వేయటమెలా?” అనే విషయంపై మీకు క్లాసు తీసుకుంటారు. నాలుగురోజుల్లో మీరూ నాలాగే యిట్టే వంట చెయ్యగలుగుతారు. ఇక చాల్లా?”

నా భార్య ముందాలోచనకి అన్నింటికి మించి నా గురించి తీసుకొంటున్న ప్రత్యేక శ్రద్ధకి లోలోనే ఆనందపడుతూ క్రిందకి దిగాను.

★★ ★★ ★★

మేముంటున్న నాలుగు పోర్షన్ల యిల్లూ — క్రింద రెండు పోర్షన్లూ, పైన రెండు ఫోర్షన్లగా వుంటుంది. కుడివేపు ఉన్న పై పోర్షన్‌లో మేం ఉంటున్నాం. కరెక్ట్‌గా మా క్రింద పోర్షన్‌లోనే ‘క్రిందాంటీ’ అని నా భార్య ముద్దుగా పిలిచే ‘క్రిష్ణవేణి’ గారుండేది.

నిజానికి ఆమెకు పెద్ద వయసుండదు. నా కన్నా కొన్ని సంవత్సరాల ముందు పెళ్ళి అవ్వటం వలన ‘ఆంటీ’గా పిలవబడుతోందంతే!

ముందే ‘క్రిందాంటీ’ క్రింద నుంటే... నేను ఒంటరిగానే పై పోర్షన్‌లో ఉండేవాడ్ని. నేను నా గదికి రావాలంటే వాళ్ళ ముందున్న మెట్లనెక్కే పైకి రావాల్సి ఉంటుంది.

నేను సాయంత్రమయ్యేక ఎక్కువసార్లు రాత్రి తొమ్మిది గంటల సమయంలో బజారు నుండి తిరిగి రావటం జరుగుతుండేది. అదే సమయంలో ‘క్రిందాంటీ’ వంట సామాన్లు ముందేసుకొని కడుగుతుండేది.

అసలే బొద్దుగా ఉన్న విగ్రహం.

ఆపైన బిగుతైన నైటీ.

నైటీని చింపెయ్యాలని ఆమె పై ఎత్తులు పోటీ పడుతుంటే...

కూర్చొని ఉన్న ఆమె వేపు చూస్తే...

నిజానికి అప్పటి దృశ్యాల్ని, యిప్పుడు ఆలోచించుకొంటేనే అలా అన్పిస్తుంది కాని...

ఆ రోజుల్లో నాకు మామూలుగానే గోచరించేవి.

**నేను పెళ్ళి చేసుకున్నాక అందాల రుచుల్ని చవి చూసినందువల్లనో ఏమో! నా వైఖరిలో చాలా మార్పు వచ్చింది.**

పాపం! లావుగా అయిపోయారు. ఆ శరీరం మోసుకోవటం ఎంత కష్టమో! అని జాలిగా చూసిన నా మనసుకి...

ఆ శరీర విగ్రహంపైనే కోరిక కల్గుతోంది.

ఆపై సొగసులను తనివితీరా స్పృశించాలనీ...

ప్రపంచ ప్రకృతి అందాలనన్నింటినీ తలదన్నేలా... ఆ భగవంతుడు సృష్టించిన ఆ అందాలను సంపూర్ణంగా అనుభవించాలని...

ఆ మదపు టేనుగు మదంతో.నా యవ్వనంతో పోరాడి... విజయవంతమైన మగతనాన్ని చవి చూపించి, ఆ తర్వాత ఆ సామ్రాజ్యాన్ని ‘సామ్రాట్’గా మారాలని... ఎన్నెన్నో కోరికలు...?

ఈ ఆశల నేపద్యంలో...

ఆ కోరికల ముంగిళ్ళలో...

నేను ‘క్రిందాంటి’ దగ్గరికి వచ్చేను..

“రా... సారధి...రా” చనువుగా పిలిచింది ఆంటీ.

ఉలిక్కిపడ్డాను నేను.

“కూర్చో” తన ప్రక్కనే సీటు చూపించింది. ఆమె కూర్చున్న సోఫాలోనే.

“ఏంటి పెళ్ళయ్యేక చాలా మారిపోయావ్?’ ’

మళ్ళీ తత్తరపాటు పడ్డాను. ఏదో మాట్లాడాలి కదాని “అబ్బే ... అదేం లేదు” జవాబిచ్చాను.

**“కనీసం చూడటం లేదు. మా ఆవిడ వుంది కదా. ఇంకెవరితో పనేం లేదు కదానా?” మళ్ళీ ఇబ్బంది పెట్టే ప్రశ్న.**

“అయ్యో... నేను చూస్తూనే ఉన్నానుగా” అన్నాను.

ఆమె పిక్కల్ని, పై సొగసుల్ని నైటీలో చూస్తున్న విషయం గుర్తుకు తెచ్చుకొని.

“సరే. వంట ఎలా చెయ్యాలో చెప్పాలిగా నీకు”

“అవును”.

“నీ భార్యకు నేర్పానుగా. తననే నేర్పమనలేకపోయావా?”

“తనకి చెయ్యటమే తప్ప ఎలాగో చెప్పటం ఇంకా బాగా తెలీదు” సర్ది చెప్పాను.

“ఇప్పుడు నాకర్జెంటు పని వుంది. బజారుకెళ్ళాలి. తర్వాత నేర్చుకోవచ్చుగా” మరలా ఆమె అడిగింది.

“ఓకే. నా భార్య ఆషాడంకి వెళ్ళేక నేర్పుదురుగాని” వెనక్కి వచ్చేశాను.

★★ ★★ ★★

ప్రతిరోజూ ఆంటీ నా వేపు చూస్తున్నారు. ఆమె చూపులో ఇంతకు ముందు పరిస్థితితో చూస్తే పూర్తి వైవిధ్యం కనిపిస్తోంది. ముందు కాస్త తడబడినా నేనూ ఆమెవేపు సూటిగా చూడటం మొదలుపెట్టేను. పరిస్థితి ఎంత వరకూ వెళ్ళిందంటే ఆమె నన్ను చూసి బాగా సిగ్గుపడుతోంది. అసలే అనుభవంతో బాగా ఎదిగిన ఆమెకు ఈ సిగ్గు ప్రత్యేక ఆభరణం అయింది.

ఎప్పటికప్పుడు కలిసి ఆమెతో మాట్లాడాలని, గడపాలని నా కన్పించసాగింది.

★★ ★★ ★★

ఆరోజు చాలా ఆనందంగా ఉంది.

నా భార్య ఆషాడంకి వెళ్ళిపోయింది.

సాయంత్రం వరకూ చాలా అసహనంగా గడిచింది. కాని ఇంటికి వచ్చిన ఆంటీని చూడగానే క్రొత్త ప్రాణం వచ్చినట్లయింది.

**ఆమె దగ్గరికి వెళ్ళిపోవాలని మనసు తహతహలాడుతోంది. కాని ''ఎందుకొచ్చావని?'' అడిగితే వెంటనే ఆలోచన కల్గింది.**

''వంట నేర్చుకోవటానికి?'' అని చెప్దామని నిర్ణయించుకుని బయలుదేరాను.

ఆంటీ గది వద్దకు చేరాను.

కాని తలుపులు దగ్గరగా వేసి వున్నాయి.

''ఇప్పుడే వచ్చిన ఆంటీ ఏమయ్యారబ్బా?'' చుట్టూ పరికించి చూశాను. ఇంతలో ''ఎవరు?'' కేక విన్పించింది.



"నేను సారథిని" గట్టిగానే చెప్పాను.

"సారథి నువ్వా. రా" అని వినిపించింది.

మెల్లగా తలుపును తోశాను. నా కళ్ళను నేనే నమ్మలేకపోతున్నాను.

ఆంటీ... మంచం మీద అర్ధనగ్నంగా పడుకుని ఉంది.

లోపలికి వచ్చేయమంది. లోపలికి అడుగు పెట్టాను.

ఒకింత భయమన్పించింది. వెంటనే ఆమె తలుపు గడియపెట్టేసింది.

"ఏంటి ఆశ్చర్యపోతున్నావ్. నీ సంగతి నాకు బాగా తెల్సు. లడ్డూ రుచి చూసేసరికి కోవా తినాలని కోరిక పడ్డావ్. నీ చూపులోనే ఆ అర్థాన్ని నేను పసిగట్టాను. నాకూ నీ పొందు కావాలి. మన్మథ బాణాల్లాంటి నీ చూపులు నాలో సెగలు రగిలించాయ్. నాలో ఆరని చిచ్చులా... మీ అంకుల్ క్యాంపుకి వెళ్ళిన దగ్గర్నుండీ రగుల్తున్న ఆ కోరికల కుంపటని చల్లార్చే వసంత కోకిలవి నాలో కోరికల బడబాగ్ని ప్రజ్వరిల్లింది.

**ఆగని గోదారిలా నాలో రగిలే కోరికలు.. వరద గోదావరిలా చెలరేగిపోయాయి.**

ప్రతి స్త్రీ ఒక పద్మ వ్యూహం.

లక్ష సంపాదించిన వానికి కోటి సంపాదించాలనీ, కోటి సంపాదించేక పదికోట్లు గడించాలని...

డబ్బుంటే బంగారం కొనాలనీ...

బంగారం దొరికితే వజ్రాన్నే సాధించాలనీ...

అలాగే...

లేలేత అందాలు గల నా భార్య పొందుతోనే నాకు స్వర్గం లభిస్తే...

సన్నంకి లావుకి తేడా... నలుపుకి తెలుపుకి తేడా... వయసు వయసుకి మెరుగులు దిద్దుకొనే అందంలా విందు.

"నాకూ ఆనందంగానే వుందండి" అనే చిన్న మాటకు—

"నాకలా వుండాలి. ఇలా కావాలి" అని శాసించే ఆంటీ కోరికకు తేడాలు ఇట్టే తెలిసిపోతున్నాయి.

ఒకరితో ఒకరు కలిసిపోయాం.

నా రెండు చేతులు చాలటం లేదు. ఆమెను నా కౌగిట్లో బంధిస్తే! అంతటి నిండైన విగ్రహం ఆమెది.

తెల్లని పాల మీగడ లాంటి శరీరం!

ఎత్తైన ఆ ఎత్తులు! నా గుండెల్ని సుతిమెత్తగా హత్తుకుంటున్నాయ్.

వెన్నలా కరిగిపోయాం.

స్పాంజిలాంటి ఆ శరీరంతో క్రీడలాడుతుంటే...

నేల మీదే అంతా జరుగుతున్నా.. కుర్లాన్ పరుపు మీదే అంతా జరుగుతున్నట్లుగా ఉంది.

ఒక్కో శరీరానిదొక లావణ్యం.

ఒక్కొక్క స్త్రీయిచ్చేది ఒక్కో రకమైన సుఖం దేని భాగ్యం, దేని సౌఖ్యం దానిదే. కోరుకొన్న ప్రతి స్త్రీ సుఖం పొందటమే నిజమైన భాగ్యం.

మరొక గంటలో అలసిన మేము కలిసి మాట్లాడుకొన్నాం. తదుపరి కార్యక్రమం గురించి—

**అంకుల్ క్యాంప్‌లో వుంటే ఆంటీ ఒంటరైంది.**

**ఆషాడం నన్ను ఒంటరి చేస్తే.**

**ఆంటీ నాకు తోడయ్యింది.**

పరస్పర సహాయం చేసుకొన్నాం. అన్నీ యిచ్చిపుచ్చుకొన్నాం. ఆమె అందాలన్నీ నా యవ్వనం తోడయ్యింది. అగ్నికి ఆజ్యం పోసినట్లు!

ఆషాడం హాయిగా గడిచిపోయింది.

★★ ★★ ★★

"క్రిందాంటీ! మీకు మరీ మరీ థ్యాంక్స్" వచ్చీ రాగానే నా శ్రీమతి ఆంటీ వద్దకు వెళ్ళి చెప్పింది. "మీరు బాగా హెల్ప్ చేశారటగా. ఆయన చెప్పారు"

"నేను చెప్పినట్లుగానే అంతా చేశాడు. నాక్కూడా చాలా హాయిగా అన్పించింది" ఆంటీ కూడా దాచుకోకుండా చెప్పింది ఇన్‌డైరెక్ట్‌గా.

"నా భార్య మళ్ళీ పురుడుకై పుట్టింటికి వెళ్తేనే ఆంటీ ఛాన్స్" వేడిగా నిట్టూర్చాను.

---

# ఒక్క రూపాయి నోటు

## అస్సామ్ జానపద గాథ



ఒక కుగ్రామంలో ఒక బ్రాహ్మణుడు నివసించేవాడు. ముసలితనం అతడిని చుట్టుముట్టసాగింది. అతని పిల్లలు కూడా పెద్ద వాళ్ళు కావడం వల్ల అతడిని బాగా చూసుకునేవారు. అయినా అత్యాశగల అతడు మతపరమైన ఆచారకర్మలకు పిలిచిందే తడవుగ హాజరై రాలినంత వసూలు చేసుకునేవాడు.

వర్షాకాలంలో ఒకనాడు సాయంకాలం దూరపు గ్రామంలో చిన్నపూజ నిర్వహించి బురదనేల గుండా కాళ్ళీడ్చుకుంటూ తిరిగి వస్తున్నాడు. కొన్ని చోట్ల నీళ్ళు, బురద మొదలైన వాటి నుంచి నడుస్తున్నాడు. బురదనేలలో పలురకాల రంగులతో కూడిన ముఖ్యంగా ధూమ్ర నీల వర్ణంగల గంట ఆకారంలోని పూలమొక్కలను చూస్తూ తన దారి కనుక్కొంటూ వెళ్తున్నాడు. అకస్మాత్తుగా అతను ఊబిలోకి నడుములోతు కూరుకుపోయి పైకి రాలేక అవస్థపడసాగాడు. ఇంతలో సమీపంలో నివసించే అతని బావ గుర్తు కొచ్చి బతుకు మీద తీపితో "బావా! నేను ఊబిలోకి కూరుకుపోతున్నాను. దయచేసి నన్ను రక్షించు" అని తన బల మంతా కూడదీసుకొని గట్టిగా అరచాడు.

అప్పటికే చీకటి పడింది. కాని అదృష్టవశాత్తు అతని కేకలు అతని బావ చెవిలో పడ్డాయి. అతను లాంతరు పట్టుకొని వచ్చి ఊబిలోంచి బయటకు తీసి తన ఇంటికి తీసికెళ్ళి కట్టుకోవడానికి పొడిబట్టలు ఇచ్చాడు. రక్షించడమే కాకుండా ఆ వృద్ధ బ్రాహ్మణుడు వేడి కాచుకోవడానికి మంట రాజేశాడు. అప్పుడు ఆ బ్రాహ్మణుడు తనను తాను మరచిపోయి గట్టిగా అరచాడు. "బావా! నన్ను గురించి విచారపడనక్కరలేదు. నా సంచీలో ఒక రూపాయి నోటు ఉంది. అది బాగా తడిసిపోయి ఉంటుంది. దయచేసి దాన్ని వేడి చెయ్యి" అన్నాడు.

ఏ.సూర్యప్రకాశ్